అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వరద బాధితులకు సంపూర్ణ న్యాయం చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 24: కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం పర్యటించిన కైకొండాయిగూడెం, దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో రూ.1.95 కోట్లు, 59వ డివిజన్‌లో రూ.2 కోట్లతో ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. అనంతరం రాజీవ్ గృహకల్ప, జలగంనగర్ తదితర వరద బాధిత ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వరద బాధితులందరినీ ప్రభుత్వం సంపూర్ణంగా ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కేఎంసీ కమిషనర్ అభిషేక్, అదనపు కలెక్టర్ మధుసూన్‌నాయక్, ఆర్డీవో గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిత

కూసుమంచి, సెప్టెంబర్ 24: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత చేకూరుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ రంగాలకు నిధులు కేటాయిచామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు రాష్ట్రంలో రూ. 637 కోట్లు కేటాయించి సగానికి పైగా నిధులను ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కూసుమంచి మండలంలో మం గళవారం పర్యటించిన ఆయన.. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలను ప్రారంభించారు. అలాగే, మండలానికి చెందిన 106 మంది బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన సైకిళ్లను కూసుమం చి హైస్కూల్లో అందజేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. చదువులో పిల్లల భవిష్యత్తు కో సం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు తమనించి తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ఈ కళాశాల వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో ముందు స్థానంలో ఉండాలని కోరారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులతో కలిసి కళాశాల గదులను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పాఠశాలలను బలోపేతం చేయడంతో ప్రభుత్వ విద్య పేద విద్యార్థులకు చేరువవుతోందని అన్నారు. డీఈవో సోమశేఖరశర్మ, డీఐఈవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి మత్స్యకారుల వినతి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

కారేపల్లి, సెప్టెంబర్ 24: కారేపల్లి పెద్దచెరువు సంబంధించి 60ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని, ఈ విషయంపై గతంలో ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తదితర సమస్యలపై మత్స్యకారులు మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సింగరేణి పారిశ్రామిక సహకారసంఘ సభ్యుల జీవనోపాధికి ఇబ్బంది కలుడుతుందన్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో చెరువుభూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని వినతిపత్రంలో కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఇమ్మడి తిరుపతిరావు, గంగరబోయిన సత్యం, మురళి, పెద్దం బాబు, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి నాణ్యతపై అవగాహన ఉండాలి

మిషన్ భగీరథ ఎస్ఈ

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

బోనకల్లు, సెప్టెంబర్ 24: తాగునీటి నాణ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్ సూచించారు. మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకులకు, సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రెండో రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పైపులైన్ మరమ్మతులను, చేతిపంపుల రిపేర్లను ఎలా చేయాలో అనే విషయాలను ఈ శిక్షణ ద్వారా తెలియజేస్తున్నట్లు చెప్పారు. మంచినీటి ల్యాబ్ పరీక్షలపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా ప్రాక్టికల్‌గా వివరిస్తున్నట్లు తెలియజేశారు. తహసీల్దార్ పున్నంచందర్, ఎంపీడీవో కోటేశ్వరరశాస్త్రి, డీఈఈ వై.శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఇందిరా డెయిరీ లబ్ధిదారుల' సర్వే

మధిర రూరల్, సెప్టెంబర్ 24: ఇందిరా డెయిరీ కార్యక్రమంలో భాగంగా మధిర మండలంలో అధికారులు చేపట్టిన సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. రెండో రోజైన మంగళవారం మండలంలో పర్యటించిన అధికారులు.. ముమ్మరంగా సర్వే నిర్వహించి పాడి పశువులు అవసరమైన బీసీ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. పాడి పశువుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలిస్తున్నారు. అధికారులు వీరప్రోలు శ్రీనివాసరావు, దురిశాల కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

జేఎల్ఎంలకు ఏఎల్ఎంలుగా ప్రమోషన్

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 24: ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్లలో పనిచేస్తున్న జూనియర లైన్‌మేన్ల (జేఎల్ఎం)కు అసిస్టెంట్ లైన్‌మేన్లు (ఏఎల్ఎం)గా ప్రమోషన్లు వచ్చాయి. ఎర్రుపాలెం సెక్షన్‌లో పగడాల వెంకటేశ్వర్లు (పెద్దగోపవరం), షేక్ అఖిల్ (నరసింహాపురం), తాళ్లూరి వంశీకృష్ణ (ఎర్రుపాలెం), మామునూరు సెక్షన్‌లో యర్రంశెట్టి రాజేశ్ (మొలుగుమాడు), ఆకుల శ్రీనివాసరావు (చౌప్పకట్లపాలెం), పెరుమాళ్ల వెంకటరమణారావు (అయ్యవారిగూడెం) మంగళవారం అసిస్టెంట్ లైన్‌మేన్లుగా బాధ్యతలు చేపట్టారు. తొలుత వీరికి వైరా డివిజన్ ఆపరేషన్ డీఈ కే.హీరాలాల్ పదోన్నతి పత్రాలు అందజేశారు. ప్రమోషన్లు పొందినప్పటికీ వారు ప్రస్తుత స్థానాల్లోనే పనిచేయాల్సి ఉంటుంది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయుంచుకొని **యర్రా రజిని, W/o: కృష్ణారావు, వయస్సు: 35 సం॥లు, వృత్తి:** గృహిణీ, **నివాసం:** ఇ.నెం. 1-119, లింగపాలెం గ్రామము, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్టారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, వేంసూరు మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్టారు వారి ఇలాఖా, లింగపాలెం గ్రామ పంచాయితీ, వేంసూరు తహశీల్దార్ & జాయింట్ సబ్ రిజిష్టారు వారి ప్రొసీడింగ్స్ నెం. 2400128989, Dated : 05/03/2024 ద్వారా నా పేరుతో NALA Order పొందబడిన వేంసూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా లింగపాలెం గ్రామంలో వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 465/ఇ/ఆ మింజుమలె య.0-05 కుంటలు అనగా 605 చ॥గ॥లు, **డాక్యుమెంట్ నెం. 457/2024, సవరణ డాక్యుమెంట్ :1949/2024** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : పెద్దిని నరసింహారావు గారి స్థలము, ఆస్తి కొలత 102.9 అడుగులు, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 53 అడుగులు, **పడమర** : ఆర్ & బి రోడ్డు, ఆస్తి కొలత 102.9 అడుగులు, **ఉత్తరము** : గిప్పు పరిచిన వారి స్థలము, ఆస్తి కొలత 53 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మల్టీపర్పస్ వర్కర్లకు బీమా సౌకర్యం

బోనకల్లు, సెప్టెంబర్ 24: గ్రామ పంచాయతీల్లోని మల్టీపర్పస్ వర్కర్లకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో కోటేశ్వరశాస్త్రి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్లు, పోస్టల్ శాఖ అధికారులతో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో 22 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా సౌకర్యాన్ని తపాలా శాఖ ద్వారా కల్పిస్తున్నట్లు వివరించారు.

ఎంబీబీఎస్ ఫస్టియర్‌లో కేజీఎంసీ విద్యార్థుల హవా!

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 24 : ఎన్ఎంసీ విడుదల చేసిన ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 99మంది వార్షిక పరీక్షలు రాయగా ముగ్గురు 75శాతానికి పైగా మార్కులు సాధించారు. మిగిలిన వారిలో 61 మంది ఫస్ట్ క్లాస్, 33 మంది సెకెండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. మరో ఇద్దరి ఫలితాలు విత్‌హెల్డ్‌లో ఆగిపోయాయి. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మెడికల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దీనికిగాను అహర్నిశలు కృషి చేసిన ప్రొఫెసర్లను, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా స్థాయి స్కేటింగ్‌లో స్లోకాకు గోల్డ్ మెడల్


స్లోకా

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 24: సత్తుపల్లి సీఐ కిరణ్ కుమార్తె స్లోకాకు ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ -2024 అంతర్‌జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను సాధించిందని మండలంలోని సాయిస్ఫూర్తి డీఏవీ స్కూల్ ప్రిన్సిపాల్ తణుకు శేషాసాయిశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కేటింగ్ అండర్-9 పోటీల్లో పాఠశాల విద్యార్థిని స్లోకాకిరణ్ అండర్-7-9 క్యాడెట్‌రింక్ 4.1 లాప్ 100 మీటర్ల విభాగంలో గోల్డ్‌మెడల్, 200 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయిలో జరిగే రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ రాములు, స్లోకాను సాయిస్ఫూర్తి హరనరి చైర్మన్, ఎంపీ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, డీఏవో జోన్ రీజన్ అధికారి పీఆర్‌కే ప్రసాద్, సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.

స్కేటింగ్‌లో సర్వజ్ఞ విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని స్కేటింగ్‌లో జిల్లా స్థాయి పోటీలో సత్తా చాటినట్లు డైరెక్టర్ కొలిపార నీలిమ తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థిని నివేదిత సిల్వర్, బ్రాంజ్ పతకం సాధించిందన్నారు. ఈ సందర్భంగా నివేదితను డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐక్యతే క్రైస్తవ సమాజానికి మేలు

వేంసూరు, సెప్టెంబర్ 24: క్రైస్తవ సేవకులు, ప్రజలు ఐక్యంగా ఉండడం ద్వారా క్రైస్తవ సమాజానికి మేలు జరుగుతుందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనోస్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెవాడ గ్రామంలో బేతేల్‌బాప్టిస్ట్ చర్చిలో ఏఐసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోదుగు ఒనేసీము, ఉపాధ్యక్షుడిగా పీ రామారావు, ప్రధాన కార్యదర్శి కే జాన్ బిల్‌మోనీ, కార్యవర్గ సభ్యులు కే కొర్నేలి, ఎ సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మీడియాసెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్‌రాజు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కెనడిరాజు, తేళ్లూరి సంజీవరావు, జయరాజు, నిరీక్షణరావు, పరంజ్యోతి, సుందరరాజు, జీవన్, పాల్గొన్నారు.

ఎంఈవోగా అమెరికాలో ఉన్న హెచ్‌ఎం!

మూడు నెలలు సెలవులో ఉన్న హెచ్‌ఎంకు బాధ్యతలు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24 : విద్యాశాఖ అధికారుల వ్యవహారం వింతగా కనిపిస్తున్నది. ఎన్‌వోసీ ఇచ్చిన విద్యాశాఖ అధికారులే ఓ హెచ్‌ఎంకు ఎంఈవోగా బాధ్యతలు అప్పగించడాన్నిబట్టి చూస్తే వారి పనితీరు అర్థమవుతున్నది. మంగళవారం నియమించిన ఎఫ్ఏసీ ఎంఈవోలలో సెలవు పెట్టి అమెరికాలో ఉన్న హెచ్‌ఎంకు ఖమ్మం అర్బన్ ఎంఈవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు మూడు నెలలపాటు సెలవు పెట్టిన హెచ్‌ఎంకు పర్యవేక్షణ అప్పగించడం పట్ల విద్యాశాఖ అధికారుల పనితీరును అద్దం పడుతుంది.

ఇన్‌చార్జి ఎంఈవోల నియామకం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24 : జిల్లాలోని 19 మండలాలకు ఆయా మండలాల్లో పని చేస్తున్న సీనియర్ హెచ్‌ఎంలకు పూర్తి అదనపు బాధ్యతలతో ఎంఈవోలుగా నియమిస్తూ మంగళవారం విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఖమ్మం రూరల్, రఘునాథపల్లి మండలాలకు మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు విధులు నిర్వర్తిస్తున్నారు.

'సామాజిక సేవలో భాగం కావడమే ఎన్‌ఎస్‌ఎస్'


సత్తుపల్లి టౌన్: ఎన్‌ఎస్ఎస్‌డే పాల్గొన్న విద్యార్థులు

మధిర, సెప్టెంబర్ 24: సామాజిక సేవా కార్యక్రమంలో పాల్పంచుకోవడం, వాటిల్లో భాగం కావడమే ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) అని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైదాస్ పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగం కావాలని ఆకాంక్షించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో తౌరియా, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ..

సత్తుపల్లి, సెప్టెంబర్ 24: పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ రవిశంకర్ మాట్లాడుతూ దేశ సమగ్రతను బలోపేతం చేసేందుకు విద్యార్థులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సాయిస్ఫూర్తి' ఇంజినీరింగ్ కళాశాలలో..

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 24: స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్‌డేను మంగళవారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు, సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో, సత్తుపలిల హాస్పిటల్ ప్రాంగణంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

కొణిజర్ల, సెప్టెంబర్ 24: మండలంలోని తనికెళ్లలో తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థినులకు ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్, నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ రజిత, ప్రిన్సిపాల్ డీ శ్రీవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో పుస్తకాల అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24 : కలెక్టర్, విద్యాశాఖాధికారి సూచనల మేరకు మంగళవారం వైరా ట్రస్మా డివిజన్ ఆధ్వర్యంలో రాత పుస్తకాలు అందజేశారు. కలెక్టరేట్‌లోని డీఈవో కార్యాలయంలో డీఈవో సోమశేఖర శర్మకు రూ.20 వేల నోటుబుక్స్ ట్రస్మా డివిజన్ బాధ్యులు అందించారు. వరదలతో నష్టపోయిన విద్యార్థులకు ఈ పుస్తకాలు అందజేయనున్నారు. ట్రస్మా వైరా డివిజన్ అధ్యక్షుడు బోడేపూడి కిరణ్, జనరల్ సెక్రటరీ నరసింహారావు, ట్రెజరర్ ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాశంకర్, మల్లికార్జున్, రామారావు పాల్గొన్నారు.

క్రియేటివ్ స్కూల్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24: నగరంలోని క్రియేటివ్ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు పుస్తకాలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు రూ.1.20 లక్షల సరుకులు అం దించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కమలాకర్ బిజ్జాల, కౌషిక్ పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం అందజేత

వేంసూరు, సెప్టెంబర్24: ఖమ్మం వరద బాధితులకు మండలంలోని అమ్మపాలెం గ్రామపంచాయతీలో సేకరించిన 8 క్వింటాళ్ల బియ్యాన్ని మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో ఖమ్మం పంపారు.

వర్తకసంఘం అధ్యక్షుడిగా నాగుబండి

పెనుబల్లి, సెప్టెంబర్ 24: పెనుమల్లి మండలం వీఎం బంజర వర్తక సంఘం అధ్యక్షుడిగా నాగుబండి ప్రభాకర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్‌గా కొణిజేటి కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడిగా ఆచంటి పుల్లారావు, ట్రెజరర్‌గా కేతేపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా మిట్టపల్లి నరేంద్ర, సహాయ కార్యదర్శి పాలెపు సతీష్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఆర్యవైశ్య సంఘం నాయకుడు ఆచంటి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

వైరా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

వైరాటౌన్, సెప్టెంబర్ 24: పట్టణంలోని శాంతినగర్(ఇందిరానగర్) ఎస్సీ కాలనీలో జైభీమ్ యువసేన యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం పెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి అతను ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పమ్మి దాసు, కరిశ రమేశ్, కాకాటి నర్సింహారావు, కుక్కల నాగభూషణం, చలపతి, దానియేలు, కృష్ణ, సాయి, కాంతారావు, నరేశ్, సైదులు, కాకాటి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఖమ్మం క్రీడాకారుల ఎంపిక

వెయిట్ లిఫ్టర్స్‌ను అభినందిస్తున్న ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, సెప్టెంబర్ 24 : గోవాలో అక్టోబర్ 14 నుంచి 18వ తేదీ వరకు జరిగే జాతీయ బెంచ్‌ప్రెస్ పోటీలకు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వెయిట్ లిఫ్టర్స్ రాపర్తి రాజా, బోయిన కార్తీక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎంపీ రవిచంద్ర అభినందించి శాలువాతో సత్కరించారు.

వరద బాధితులకు కిట్ల పంపిణీ

కిట్లు అందజేస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 24 : మున్నేరు వరద బాధితులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ అండగా నిలిచింది. మంగళవారం కాల్వొడ్డు ప్రాంతంలోని వరద బాధితులకు ఆహార పదార్థాలు, శానిటరీ వస్తువులు, వంట సరుకులతో కూడిన కిట్లను అందజేసింది. వరద బాధిత ప్రాంతాల్లో ఉచితంగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధి కైలాస్‌కాంత్ మాట్లాడుతూ బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. మరో ప్రతినిధి యూఎస్ఎన్ రెడ్డి, లండన్ సురేశ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు 'ఏఐఎస్ఎఫ్' బుక్స్ పంపిణీ

నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న పోటు ప్రసాద్

రఘునాథపాలెం, సెప్టెంబర్ 24 : మున్నేరు వరదలకు సర్వస్వాన్ని కోల్పోయిన వరద బాధిత విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ నోట్స్‌బుక్స్ వితరణ చేసింది. మంగళవారం ఖమ్మంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకుడు పోటు ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. వరద ప్రవాహానికి విద్యార్థులు బుక్స్, బ్యాగులు, సర్టిఫికెట్లు కోల్పోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు పోటు పూర్ణచందర్‌రావు, ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, శివనాయక్, రాకేశ్, ప్రతాప్, గోపి, రోహిత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్

కోర్టు ఆవరణలో శ్రమదానం చేస్తున్న జడ్జి, న్యాయవాదులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 24: స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో 6వ అదనపు జిల్లా జడ్జీ ఎం శ్రీనివాస్, సబ్ జడ్జి షేక్ మీరా ఖాసీంసాహేబ్, న్యాయవాదులు, సిబ్బందితో కలిసి కోర్టు ప్రాంగణం శుభ్రం చేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఆడమ్స్, సెక్రటరీ రమేశ్, న్యాయవాదులు జానకీరామారావు, కృష్ణప్రసాద్, వెంకటకృష్ణ, దాస్, దర్గావలి, సాంబశివరావు, గోపాలరావు, ఏవో రవి, సూపరింటెండెంట్ రవీంద్ర, సయ్యద్ మహ్మద్‌పాషా, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ సెకండియర్ ఫలితాల్లో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 24: జేఎన్‌టీయూ హైదరాబాద్ ఇటీవల ప్రకటించిన రెండో సంవత్సరం రెండోవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో మదర్ థెరిస్సా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (మిస్ట్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సివిల్ బ్రాంచ్ నుంచి ఎన్ అనిత 8.2, కే లతశ్రీ 8.05, టీ నర్సింహారావు 7.3, ఎలక్ట్రికల్ విభాగంలో కే గౌతమి 8.5, ఎన్ నితీష్‌చౌదరి 7.95, ఎలక్ట్రానిక్స్ విభాగంలో బీ తేజశ్రీ 9.25, షేక్ ఇస్రాత్‌ఆర 8.65 ఎస్‌జీపీఏ సాధించారు. సీఎస్ఈ విభాగంలో పీ నాగజ్యోతి 8.8, ఆర్ అరుంధతి 8.5, సీఎస్ఎం విభాగంలో పీ ఉష 8.5, యు ఉషారాణి, మౌనింగ్ విభాగంలో ఆర్ శివసుందర్‌రావు 8.2, ఎ లోకేష్ 7.75 సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సీ హరికృష్ణ, వివిధ విభాగపతులు, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

జోనల్‌స్థాయి పోటీలకు కోదుమూరు విద్యార్థులు

చింతకాని, సెప్టెంబర్ 24: జోనల్‌స్థాయి పాఠశాలల క్రీడాపోటీలకు మండలానికి చెందిన కోదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఖమ్మంలో గురువారం జరిగే రాష్ట్రస్థాయి అర్హత పోటీలకు అండర్-14, 17 విభాగాల్లో తమ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపిక కావడం పట్ల కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఎంఈవో మోదుగు శ్యాంసన్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 24: మద్యం తాగిన మత్తులో గడ్డిమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మం నగరంలోని మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం, బీరోలు గ్రామానికి చెందిన ఎల్లావుల వెంకటేశ్వర్లు(35) ఖమ్మం నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలో కుటుంబంతో నివాసముంటున్నాడు. నగరంలోని ఓ ఆర్టీఏ ఏజెంట్ వద్ద గుమస్తాగా జీవనం కొనసాగిస్తున్నాడు. వెంకటేశ్వర్లు సోమవారం అతిగా మద్యం తాగి ఆ మత్తులో గడ్డిమందు తాగి ఇంటికొచ్చాడు. తాను గడ్డి మందు తాగానని భార్యకు చెప్పడంతో వెంటనే కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి సోదరుడు ఉప్పయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బారుగూడెంలో జూదరుల అరెస్టు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 24: మండలంలోని బారుగూడెం పరిధిలోని చెరువు వద్ద పేకాట ఆడుతున్న ఆడుతున్న పలువురిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఖమ్మం రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని బారుగూడెం సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పక్కా సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. పేకాట ఆడుతున్న పలువురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులకు పట్టుబడిన వారిలో బారుగూడేనికి చెందిన యన్నబోయిన నాగరాజు, మారబోయిన భాస్కర్‌రావు, వలబోయిన శ్రీను, గొల్లగూడేనికి చెందిన ఉపేందర్ తదితరులు ఉన్నట్లు సమాచారం.

ప్రపంచ నదుల దినోత్సవం

కొణిజర్ల, సెప్టెంబర్ 24: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రపంచ నదుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నదులను పరిశుభ్రంగా ఉంచాలని, నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ శిక్షణకు దరఖాస్తులు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 24: ప్రధానమంత్రి విశ్వకర్మ శిక్షణకు మహిళా అభ్యర్థులు (శిక్షణ సర్టిఫికెట్ పొందిన వారు) దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం టేకులపల్లి మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత మంగళవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. టైలరింగ్, బుట్టలు, చీపుర్ల తయారీ, బ్యూటీషియన్, బొమ్మల తయారీపై ఆరురోజుల కాల వ్యవధితో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5గంటల వరకు టేకులపల్లి మహిళా ప్రాంగణంలో దరఖాస్తు అందజేయాలన్నారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు రూ.4 వేల స్టైఫండ్, రూ.15 వేల టూల్‌కిట్ అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 7660022512 నెంబరును సంప్రదించాలని కోరారు.

మహిళా అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపాలెం, సెప్టెంబర్ 24: ఖమ్మం టేకులపల్లి మహిళా ప్రాంగణంలో మహిళా అధ్యాపక (టెంపరరీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటన లో సూచించారు. టైలర్, బ్యూటీషియన్ పోస్టులకు ఇంటర్ ఆపైన విద్యార్హత గలవారు అర్హులన్నారు. ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'వీరన్నపై కేసును వెంటనే ఎత్తివేయాలి'

ఖమ్మం, సెప్టెంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్ననపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు కేసులకు పార్టీ శ్రేణులు భయపడేదిలేదన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

మధిర రూరల్, సెప్టెంబర్ 24: మండలంలోని ఆత్కూరు గ్రామంలో ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో దాతలు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి మంగళవారం చేపట్టే కార్యక్రమంలో భాగంగా అన్నదాతలు మంగళవారం అన్నదానం చేశారు. ఖమ్మంపాడుకు చెందిన దివ్య పూర్ణిమ పుట్టిన రోజు సందర్భంగా దాతలు అన్నదానం చేశారు.

'పొట్టి శ్రీరాములు పేరు మార్పును ఉపసంహరించుకోవాలి'

బోనకల్లు, సెప్టెంబర్ 24: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బోనకల్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేడే వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. త్యాగధనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

శాస్త్రీయ నృత్యంలో కూచిపూడి అగ్రస్థానం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 24: భారతీయ శాస్త్రీయ నృత్యాల్లో కూచిపూడి అగ్రస్థానంలో నిలిచిందని ఆశ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. వెంపటి మోహన్‌రావు కూచిపూడి డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కూచిపూడి శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన విద్యార్థులకు నాట్యాచారిని అనూష ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లు కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, అనూష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.